సాగునీటి సంఘాల ఊసేదీ?

- ఏళ్లుగా పట్టింపు లేని వైనం
- ఇబ్బందుల్లో ఆయకట్టు రైతులు


ఎస్సారెస్పీ డీ63ఏ డిస్ట్రిబ్యూటరీ కాలువ

పెగడపల్లి: సాగునీటి సంఘాలపై అధికారులు, పాలకులకు పట్టింపు లేకుండా పోతోంది. పదిహేనేళ్లవుతున్నా సాగునీటి సంఘాల ఊసే కనబడటం లేదు. వాటి ఏర్పాటుకు అధికారులు, పాలకవర్గాలు పూనుకోకపోవడం ఆశ్చర్యం కల్గిస్తోంది. చెరువులు, కుంటల నుంచి సాగునీటి విడుదల, యాజమాన్య పద్ధతులు అధ్వానంగా తయారవుతున్నాయి. దీంతో ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది.

అసలేమిటీ సాగునీటి సంఘాలు..?

గుర్తింపు పొందిన చిన్న, మధ్య, భారీ నీటివనరుల పరిధిలో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి సంఘాలను గతంలో ఏర్పాటు చేసింది. ఆయకట్టు రైతులందరినీ ఇందులో సభ్యులుగా చేర్చారు. వారు డైరెక్టర్లు, అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఇక వారి పరిధిలోనే సాగునీటి వనరుల అభివృద్ధి వినియోగం జరుగుతాయి. రైతుల సమస్యలను గుర్తించడం, వాటిని అధికారుల దృష్టికి తీసికెళ్లడం, సత్వర పరిష్కారానికి కృషి చేయడం వారే చేస్తారు. సాగునీటి వనరుల అభివృద్ధికి ఏటా నిధులు కూడా విడుదలవుతాయి. అవసరాన్ని బట్టీ సాగునీటి సంఘాల ఆధ్వర్యంలోనే వాటిని వ్యయం చేస్తారు. సకాలంలో సాగునీటి సరఫరా, వృథా అరికట్టడం వంటి బాధ్యతలను ఇవి చేపడతాయి.

పూర్తిగా వ్యవసాయాధారితం..

జగిత్యాల జిల్లా పూర్తిగా వ్యవసాయాధారితం. జిల్లాలో సుమారు రెండు లక్షలకు పైగా రైతులున్నారు. జిల్లావ్యాప్తంగా 3.50లక్షల హెక్టార్ల వ్యవసాయ భూమి ఉంది. ఎస్సారెస్పీ కాలువ కింద లక్ష హెక్టార్ల ఆయకట్టు ఉంది. చెరువులు, కుంటల కింద సుమారు 2లక్షల హెక్టార్ల వరకు ఆయకట్టు ఉంటుంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో సాగునీటి సంఘాల ఆవశ్యకత ఎంతో ఉంది.

నీటి సంఘాల ఊసే లేదు



2006లో సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. ఆ తరువాత రెండేళ్లలో వాటి కాలపరిమితి ముగిసింది. 2008లో తిరిగి ఎన్నికలు జరగాల్సి ఉండగా.. నేటివరకు ఆ ఊసే లేదు. సాగునీటి సంఘాలను బలోపేతం చేయాల్సింది పోయి తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సంఘాలు లేక సాగు నీటి కోసం వివాదాలు తెలెత్తుతున్నాయి.

– గోలి సురేందర్‌రెడ్డి, ఎస్సారెస్పీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్

పర్యవేక్షణ కరువు



సాగునీటి వనరులపై పర్యవేక్షణ కరువైంది. మిషన్ కాకతీయ పేరుతో పలు చెరువులు, కుంటల పునరుద్ధరణకు గత ప్రభుత్వం రూ.కోట్లు వ్యయం చేసినా.. పర్యవేక్షణ లోపం కారణంగా నాణ్యత తీసికట్టుగా మారింది. సాగునీటి సంఘాలుంటే ఇలా జరిగి ఉండేది కాదు. ఆ సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు, రైతులు దగ్గర ఉండి పనులను పర్యవేక్షించేవారు. ప్రభుత్వం సంఘాల బలోపేతంపై దృష్టి పెట్టాలి.

– తడుకమడ్ల భూమ్‌రెడ్డి, రైతు, పెగడపల్లి

ప్రభుత్వ పరిధిలో ఉంది



సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించింది. కాలువల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు వెచ్చించింది. ఆ నిధులను నీటి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో ఖర్చు చేసింది. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టలేదు. చిన్ననీటి వనరుల బలోపేతం కోసం సంఘాల అజమాయిషీ అవసరం.

– రమేశ్, డీఈ, ఇరిగేషన్



సారంగాపూర్: లక్ష్మీదేవిపల్లి, అర్పపల్లి గ్రామ శివారుల్లోని పంట పొలాలకు సాగునీరందించే కాలువలో పిచ్చిమొక్కలు, గుర్రపు డెక్కతో చివరి భూములకు సాగునీరందడం లేదు. డి–53, 13ఆర్ ప్రధాన కాలువ నుంచి పంట పొలాలకు వివిధ ఫీడర్(చానళ్లు) ద్వారా సాగునీరు చేరుతుంది. లక్ష్మీదేవిపల్లి గ్రామానికి ఆనుకొని వెళ్లే ఈ ఫీడర్ చానల్ కింద లక్ష్మీదేవిపల్లి, అర్పపల్లి గ్రామ రైతులకు సాగునీరందుతోంది. కాలువ పరిస్థితి మాత్రం అత్యంత దయనీయంగా ఉంది. నీటిపారుదల శాఖ అధికారులు ఉపాధిహామీ పథకం కింద కూలీలతో తీయించి సాగునీరు చేరేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఈ సమస్యపై సంప్రదించాల్సిన అధికారి
వాజీద్‌అలీ, డీఈ, నీటిపారుదల శాఖ, ఎస్ఆర్ఎస్‌పీ, ఫోన్ నంబర్: 7386825430

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 94400 61630, 9705346643

క్లుప్తంగా

తెలుగు ఉపాధ్యాయుడికి డాక్టరేట్


డాక్టరేట్ పట్టా అందుకున్న గంగాధర్

మల్యాల: కరీంనగర్ జిల్లా కథలు–భాషా పరిశీలన అంశంపై పరిశోధన చేసిన మల్యాల మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన ముత్యంపేట చంద్రయ్య–లక్ష్మి కుమారుడు గంగాధర్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న గంగాధర్ పదోతరగతి వరకు తక్కళ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ పట్టా పొందారు. జగిత్యాలలోని ఎస్‌కేఎల్ఎస్ఆర్ కళాశాలలో తెలుగు పండిట్ కోర్సు పూర్తి చేసి, ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగులో పీజీ చేసి గోల్డ్ మెడల్ సాధించాడు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత


పాఠశాల పరిసరాలను శుభ్రం చేస్తున్న సిబ్బంది

మెట్‌పల్లి: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని కమిషనర్ మోహన్ అన్నారు. పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్‌లో గురువారం మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించారు. డీఈ నాగేశ్వర్‌రావు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ తదితరులున్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ


సౌండ్ సిస్టం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

మల్లాపూర్: రేగుంట ప్రాథమిక పాఠశాలకు గురువారం 2003–04 బ్యాచ్ 7వతరగతి పూర్వ విద్యార్థులు డీజే బాక్సు, సౌండ్ సిస్టంలను విరాళంగా అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు గోవర్దన్, అనిల్, పూర్వ విద్యార్థులు బొల్లారపు వినోద్, మోతె రవి, పన్నాల శేఖర్, ఎండీ ఆసిఫ్, దువాక నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధాలతో పోరాటాన్ని ఆపలేరు

మల్లాపూర్: నిర్బంధాలతో రైతుల పోరాటాన్ని ఆపలేరని రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు కోమ్ముల జీవన్‌రెడ్డి అన్నారు. షరతుల్లేని రుణమాఫీ అమలుకు ప్రజాభవన్ ముట్టడి నేపథ్యంలో గురువారం బీఆర్ఎస్, రైతు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ నాయకులు డబ్బా రమేశ్‌రెడ్డి, మచ్చర్ల శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల రాజశేఖర్‌రెడ్డి, నల్ల నారాయణరెడ్డి, రైతు సంఘం నాయకులు న్యావనంది లింబారెడ్డి, నత్తి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. నాగేశ్వర్‌రావు, కల్లెడ శంకర్, రిక్కల సంజీవ్‌రెడ్డి, శ్రీకాంత్ ఉన్నారు.

మేడిపల్లి: బీఆర్ఎస్ మండల నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ ఎంపీటీసీ మకిలి దాసు, దేశవేని కృష్ణ, హైమద్, ముక్కెర గంగధర్, నూతిపల్లి చిన్నభూమన్న, తోపారపు అర్జున్ తదితరులున్నారు.

ఉపాధిహామీ పనుల తనిఖీపై గ్రామసభ


మోరపల్లిలో గ్రామసభ

జగిత్యాలజోన్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సామాజిక తనిఖీలో భాగంగా గురువారం జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో చేసిన పనులు, చెల్లించిన డబ్బులపై వివరాలు సేకరించారు. ఉపాధి హామీ పరిశీలకుడు మురళిమోహనచారి, సింగిల్‌విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ నరేశ్, గ్రామ కార్యదర్శి రాజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ గంగరాజం, సామాజిక తనిఖీ బృందం సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

వెళ్లింది 17 మంది.. వచ్చింది ఆరుగురే..


మల్లాపూర్ శివారులోని మోడల్ స్కూల్

మల్లాపూర్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 17 మంది ఇటీవల బదిలీ అయ్యారు. అయితే వారి స్థానంలో కేవలం ఆరుగురు పీజీటీ, టీజీటీలు మాత్రమే స్కూల్‌కు వచ్చారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మోడల్ స్కూల్‌లో ప్రస్తుతం ఆరోతరగతిలో 82 మంది, ఏడోతరగతిలో 89, ఎనిమిదిలో 100, తొమ్మిదిలో 93, పదిలో 100, ఇంటర్‌లో 205 మొత్తం 669 మంది చదువుతున్నారు. పూర్తిస్థాయి సిబ్బంది రాకపోవడంతో విద్యార్థులకు బోధన కష్టంగా మారింది. అయితే హావర్లీ బేస్ట్ టీచర్లను తాత్కాలిక ప్రాతిపదికన నియమించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భూమేశ్ తెలిపారు. తెలుగు–1, ఇంగ్లిష్–2, మ్యాథ్స్–2, ఎకనామిక్స్–1, కామర్స్–1, బాటనీ–1, సోషల్–1 మొత్తం 9 పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

ఇబ్రహీంపట్నం: మండలంలోని 16 గ్రామాల్లో శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం తెలిపారు. చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేస్తామని తెలిపారు.

ప్రభుత్వ పెద్దలను బద్నాం చేస్తే ఊరుకోం

పెగడపల్లి: పెగడపల్లి సహకార సంఘాన్ని సంబంధిత అధికారులు తనిఖీ చేస్తుంటే అట్టి తనిఖీలను ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు అంటగట్టడం సరి కాదని మండల కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు రాములుగౌడ్, నాయకులతో కలిసి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం మాట్లాడారు. పెగడపల్లి సహకార సంఘంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని వస్తున్న అనుమానాలు, ఆరోపణల నేపథ్యంలో సంబంధిత జిల్లా సహకార అధికారులు సొసైటీలో విచారణ చేపడితే.. రాజకీయ కక్షతో అధికారపక్ష నాయకులు సంబంధిత అధికారులతో తమ సంఘంపై విచారణ చేయిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సంఘం చైర్మన్ రమణారావు ఆరోపించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విండో డైరెక్టర్లు సుధీర్, సత్తిరెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న విజయలక్ష్మి

జగిత్యాలటౌన్: గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం జీవో జారీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వేములవాడ ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. గురువారం జగిత్యాల గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయ నిధి ఫౌండేషన్ కార్యాలయం ఎదుట సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ప్రతినిధులు పూజారి అరుణ, సముద్రాల లత, చిట్యాల లక్ష్మి పల్లికొండ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: ప్రభుత్వం ఇటీవల గల్ఫ్ కార్మికుల కోసం ఎన్ఆర్ఐ పాలసీని తీసుకురావడం చారిత్రాత్మకమని గల్ఫ్ కార్మికులు పేర్కొన్నారు. రేచపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఇబ్రహీం, మహేశ్ పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

పెగడపల్లి: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని అంగన్‌వాడీ టీచర్లు సూచించారు. పోషణ్ అభియాన్‌లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం చేతుల పరిశుభ్రత, ఆరోగ్య భద్రత, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై తల్లులు, మహిళలకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలపై ర్యాలీలు తీశారు. సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రూ.కోటితో మార్కెట్‌ను అభివృద్ధి చేస్తాం


మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.కోటితో అభివృద్ధి పనులు చేపడతామని మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు తెలిపారు. గురువారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ సభ్యులతో సాధారణ సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డులో రూ.70లక్షలతో సీసీ ప్లాట్‌ఫాంల నిర్మాణం, రూ.30లక్షలతో 4 షాపింగ్ కాంప్లెక్సుల నిర్మాణానికి తీర్మానం చేసి ఆమోదించినట్లు తెలిపారు. వైస్ చైర్మన్ ఎలాల వెంకట్‌రెడ్డి, సభ్యులు చిట్యాల భూమరెడ్డి, దామెర శ్రీనివాస్, తిపిరి అశోక్, రావుల గణేశ్, బుక్య రాజేందర్, బుస రాజేశ్వర్, బధనకుర్తి భూమన్న, బొల్లవేన శంకర్, గూడమంజర్ల నవ్య, గుమ్మల రమేశ్, ఊటూరి ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

పీఎస్‌హెచ్‌ఎం జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి

ఇబ్రహీంపట్నం: ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ టీజీ జిల్లా అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడిగా రాయికల్ మండలం చింతలూరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చల్ల లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ విజయభాస్కర్‌ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్‌గౌడ్ గురువారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు కోట శ్రావణ్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్‌లో ఎన్నికలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

బీజేపీకి మద్దతివ్వాలి

మెట్‌పల్లి: దేశంలో సుపరిపాలన కోసం ప్రజలంతా బీజేపీకి మద్దతివ్వాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి రుద్ర శ్రీనివాస్ కోరారు. పట్టణంలోని 14వ వార్డు 220 బూత్‌లో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి సుఖేందర్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేశ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్ తదితరులున్నారు.

ముసాయిదాపై అభ్యంతరాలు సమర్పించండి


పెగడపల్లి: రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన అధికారులు

పెగడపల్లి: గ్రామ పంచాయతీ ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే సమర్పించాలని మండల అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. మండలంలో 23 పంచాయతీలు, 199 వార్డులుండగా.. వార్డులవారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించామన్నారు. మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్‌రావు, ఎంపీవో మహేందర్, రాములుగౌడ్, మల్లారెడ్డి, కొమురెల్లి పాల్గొన్నారు.

కథలాపూర్: ఓటరు జాబితాపై అభ్యంతరాలను స్వీకరించేందుకు మండలస్థాయిలో రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించడం మంచిదే కానీ.. రాజకీయ నాయకులకు ఓటరు జాబితాలను అధికారులు అందించాలని బీజేపీ జిల్లా నేత వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికలపై వార్డులవారీగా ఓటరు జాబితా ప్రదర్శనపై రాజకీయ పార్టీల నేతలతో అధికారులు సమావేశం నిర్వహించారు. అధికారులు నిబంధనలు వివరిస్తుండగా.. వెంకటేశ్వర్ మాట్లాడారు. ఓటరు జాబితాను ఎందుకు అందించలేదని ఎంపీడీవోను నిలదీశారు. ఎంపీవో రాజశేఖర్, కాయితి నాగరాజు, కల్లెడ శంకర్, రమేశ్, కాసోజి ప్రతాప్, మిట్టపెల్లి గంగారెడ్డి పాల్గొన్నారు.

రాయికల్: ఓటరు జాబితా అభ్యంతరాలపై వివిధ పార్టీల ప్రతినిధులతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిరంజీవి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీవో సుష్మ పాల్గొన్నారు.

ధర్మపురి: మండల పరిషత్ కార్యాలయంలో అధికారి రవీందర్ ఆధ్వర్యంలో రాజకీయ నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీవో నరేశ్‌కుమార్, సిబ్బంది మహేశ్ తదితరులున్నారు.

మల్యాల: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో స్వాతి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. సూపరింటెండెంట్ నాగరాజు, ఎంపీవో ప్రవీణ్, నాయకులు జనగం శ్రీనివాస్, గాజుల మల్లేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండల పరిషత్ కార్యాలయాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి వార్డులవారీగా ఓటరు జాబితాలపై అభ్యంతరాలను స్వీకరించారు. ఎంపీడీవోలు గంగాధర్, లచ్చాలు, ఎంపీవోలు శశికుమార్‌రెడ్డి, ఏవీకే రాజు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితాను సిద్ధం చేసినట్లు ఎంపీడీవో జగదీశ్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. రాణి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: ఓటర్ల జాబితాల్లో ఏమైనా తప్పొప్పులుంటే మా దృష్టికి తీసుకొస్తే సవరిస్తామని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. వివిధ పార్టీల రాజకీయ నాయకులతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గూడ శ్రీకాంత్, ఎలాల దశరథ్‌రెడ్డి, బాయి లింగారెడ్డి, రమేశ్, గుజ్జెరి ప్రకాశ్ పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో రామకృష్ణ సమావేశం నిర్వహించారు. ఎంపీవో కృపాకర్, కొంతం రాజం, రాజేశ్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్..



భూతగాదాలో ఒకరికి తీవ్ర గాయాలు

ధర్మపురి: భూతగాదా విషయంలో ఇద్దరి మధ్య జరిగిన దాడిలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. ధర్మపురి మండలం నక్కలపేటకు చెందిన మూటపెల్లి శ్రీనివాస్, మూటపెల్లి లక్ష్మణ్ మధ్య కొంతకాలంగా భూమి తగాదాలున్నాయి. గురువారం శ్రీనివాస్ ప్రహరీ నిర్మాణం కోసం తవ్వుతున్నాడు. ఆ భూమి తనదే అంటూ లక్ష్మణ్ గడ్డపారతో శ్రీనివాస్ తలపై దాడి చేశాడు. తీవ్ర గాయపడిన శ్రీనివాస్‌ను ఆస్పత్రికి తరలించారు. శ్రీనివాస్ వదిన రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేశ్ తెలిపారు.

నక్కలపేటలో ఉద్రిక్తత

పోలీసులు ఆలస్యంగా గ్రామానికి రావడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. శ్రీనివాస్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లే వరకూ రాకపోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు గంటపాటు వాహనాన్ని అడ్డుకుని ఎస్సై రావాలని డిమాండ్ చేశారు. ఎస్సై మహేశ్, బుగ్గారం ఎస్సై శ్రీధర్‌రెడ్డి గ్రామస్తుల వద్దకు చేరుకుని వారికి నచ్చజెప్పారు. న్యాయం జరిగేలా చూస్తామని చెప్పడంతో గ్రామస్తులు శాంతించారు.

గోల్డ్‌లోన్ చెల్లించాలని ఫోన్ కాల్

- రూ.7వేలు మోసం

కథలాపూర్: భూషణరావుపేటకు చెందిన ఓ యువకుడికి బంగారంపై తీసుకున్న రుణం చెల్లించాలని ఓ ఆగంతకుడు కాల్ చేయగా రూ.7వేలు పంపి మోసపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. యువకుడికి గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి గోల్డ్ లోన్ డబ్బులు చెల్లించాలని, లేకుంటే ఆస్తులు జప్తు చేస్తామని బెదిరించారు. బాధితుడు అయోమయానికి గురై తన స్నేహితుడి ఫోన్ నుంచి ఫోన్‌పే ద్వారా రూ.7వేలు పంపించాడు. తర్వాత సదరు వ్యక్తి ఫోన్ స్విచ్ఛాఫ్ అని రావడంతో బాధితుడు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు.

భార్యను వేధిస్తున్న భర్తపై కేసు

సారంగాపూర్: భార్యను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్న భర్తపై పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. సారంగాపూర్ ఎస్సై దత్తాద్రి కథనం ప్రకారం.. లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన ఇందారపు జ్యోతి భర్త గంగాధర్ పెళ్లయిన ఏడాది తరువాత తాగుడు, ఇతర వ్యసనాలకు బానిసయ్యాడు. తరచూ తాగి వచ్చి జ్యోతిని హింసించేవాడు. జ్యోతి సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. గంగాధర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి మృతి

మెట్‌పల్లి: పట్టణంలోని కళానగర్‌లో ఇంట్లో ఒంటరిగా ఉంటున్న ఎగ్గర్ల మమత(65) మృతిచెందినట్లు పోలీసులు గురువారం గుర్తించారు. మమత ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో గమనించిన ఇరుగుపొరుగు వారు పోలీసులకు సమాచారమందించారు. వారు వచ్చి లోపలి నుంచి ఉన్న తలుపు గడియను తొలగించి చూడగా శవమై కనిపించింది. ప్రమాదవశాత్తు జారి పడి మృతిచెంది ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

నిమజ్జనంలో పరస్పరం దాడులు

మల్యాల: మండలంలోని పలు గ్రామాల్లో గణేశ్ నిమజ్జనంలో యువకులు పరస్పర దాడులు చేసుకున్నారు. మల్యాల మండల కేంద్రంతో పాటు నూకపల్లి గ్రామంలో సైతం యువకులు దాడులు చేసుకోగా.. స్థానికులు రాజీ కుదిర్చినట్లు తెలిసింది.

సంక్షిప్త వార్తలు

దరఖాస్తులు ఆహ్వానం

కథలాపూర్: కథలాపూర్ మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల తాత్కాలిక భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అనిత గురువారం తెలిపారు. పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, కామర్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణితం, ఇంగ్లిష్ పోస్టులకు పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సైన్స్, సోషల్ సబ్జెక్టులకు డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 21 లోగా దరఖాస్తు సమర్పించాలని సూచించారు.

ముగిసిన క్రీడాపోటీలు


మేడిపల్లి: రెండు రోజులుగా మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న స్కూల్‌స్థాయి ఆటల పోటీలు గురువారం ముగిశాయి. వివిధ విభాగాల్లో క్రీడలు నిర్వహించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు నిరంజన్ తెలిపారు. ఖోఖో అండర్ 17 విభాగంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలవగా.. ద్వితీయ స్థానంలో వల్లంపల్లి పాఠశాల విద్యార్థులు నిలిచారు. వాలీబాల్ అండర్ 14 విభాగంలో గురుకుల విద్యార్థులు మొదటి స్థానంలో, ద్వితీయ స్థానంలో జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు నిలిచారు. బాలికల వాలీబాల్ అండర్ 17 విభాగంలో జెడ్పీహెచ్ఎస్ మేడిపల్లి ప్రథమ స్థానం, పోరుమల్ల సన్‌రైజ్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. మండల విద్యాధికారి నరేశం, గురుకుల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, పుష్పలత, కిషోర్, సురేశ్, తిరుమల్, దయాకర్, శ్యామ్, లక్ష్మణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీతోనే కుటుంబాలకు ధీమా


రాయికల్‌లో మాట్లాడుతున్న బలరామకృష్ణ

రాయికల్: ఎల్ఐసీతోనే కుటుంబాలకు ధీమా అని జగిత్యాల బ్రాంచ్ ఎల్ఐసీ ఎస్‌బీఎం బలరామకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలో మాట్లాడుతూ.. దేశంలోనే అత్యుత్తమమైన బీమా సంస్థ ఎల్ఐసీ అని, ప్రతి ఒక్కరూ బీమా చేయించుకుంటేనే వారి కుటుంబాల్లో ధీమాగా ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 30 లోపు ప్రతి ఒక్కరూ బీమా చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎం సుబాకర్, ఏబీఎంలు సత్యనారాయణరావు, సురేశ్ పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం


భూమేశ్‌ను సన్మానించిన విద్యార్థులు

మల్లాపూర్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో గురువారం బదిలీపై వచ్చిన ప్రిన్సిపాల్ భూమేశ్‌తోపాటు ఎస్ఎంసీ చైర్మన్ ఆకుల తేజస్విని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ భూమేశ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తామన్నారు. మోడల్ స్కూల్ పీజీటీ, టీజీటీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.